NALLA NEWS CHANNEL
ప్రజల చైతన్య వారధి

నల్లా సమాచార్ .నెట్

డిజిటల్ దినపత్రిక      జనం కోసం సమాచారం      ఎడిటర్: నల్లా సంజీవరెడ్డి



విలేఖరులుగా అవకాశం దొరుకతలేదా?
పనిచేయాలని అనుకుంటున్నారా?
అవకాశం ఇస్తాం... ఎందుకు ఆలస్యం...
మీకు నల్లా 24/7 న్యూస్ ఛానల్
నల్లా సమాచార్ న్యూస్ దినపత్రిక
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్ లో
పని చేయడానికి అవకాశం కల్పిస్తుంది
మీ ప్రాంత సమస్యలపై అవగాహన ఉండి
ఆ సమస్యను చక్కటి వార్త రూపంలో
మార్చగలిగితే చాలు....మీరే
"నల్లా"విలేఖరులు...సంప్రదించండి
9849396606 7981110845



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 3 సంచిక : 235 2-05 - 2025 పేజీలు : 8 వెల : రూ.2/-

Digital Edition


## ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా భారత్



- వేవ్స్ సదస్సు ప్రారంభంలో ప్రధాని మోడీ
- హాజరైన చిత్రరంగ ప్రముఖులు

వివరాలు 2

## శంషాబాద్‌లో మూడున్నర కిలోల బంగారం పట్టివేత



వివరాలు 2

# సమ్మె ఆలోచన విరమించుకోండి



- ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోంది
- సంస్థను కాపాడుకునే బాధ్యత మనదే
- గత అప్పులకు వడ్డీల కోసం అప్పులు చేస్తున్నాం
- మేడే ఉత్సవాల్లో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మే1
ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ

మిగతా 2 లో..



## కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

- తెలంగాణలోనూ తూతూ మంత్రంగా సర్వే
- ఎవరో డిమాండ్ చేస్తే తీసుకున్న నిర్ణయం కాదు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,మే1
బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలు రూపొందించేందుకు ఉపయోగ పడుతుంది. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది. అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదు. ఇది రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదు. సామాజిక న్యాయానికి

మిగతా 2 లో..



## కేటీఆర్‌కు లండన్ ఆహ్వానం

ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ నుంచి పిలుపు

2 లో

## ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

- వచ్చే మార్చినాటికి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

2 లో




ఎస్ఎల్బీసీ టన్నెల్ సంఘటన దురదృష్టకరం అని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బాధ్యతగా ఆ కుటుంబ సభ్యులను ఆదుకుంటాం.. దొరకని ఆరు మృతదేహాలు బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వపరంగా ఒక్కో కుటుంబానికి 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాం.. జియో లాజికల్ సర్వే సూచన మేరకే రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేశాం..

ఆరు మృతదేహాల ఘటన స్థలంలో క్రిటికల్ కండిషన్ ఉంది, రెస్క్యూ సిబ్బంది ప్రాణాలకు ముప్పు పొంచి ఉండటంతో పనులు ఆపేశామని అన్నారు.

కేంద్ర ఎన్నికల సంఘం

## కీలక నిర్ణయం




జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో ఓటర్ అనుసంధానం

న్యూఢిల్లీ,మే1
ఓటర్ల జాబితాను నవీకరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాను జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో అనుసంధానం చేయనున్నట్లు ఇసి గురువారం ప్రకటించింది. ఓటర్ల జాబితాలో పవిత్రతను నిర్ధారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారత రిజిస్ట్రార్ జనరల్ నుండి ఎలక్ట్రానిక్‌గా ఎప్పటికప్పుడు

మిగతా 2 లో..



## కష్టపడితేనే పనివిలువ తెలుస్తుంది

- ప్రతి ఒక్కరూ కష్టపడే అవకాశం ఉండాలి
- ఉపాధి శ్రామికులతో ఆత్మీయ సమావేశంలో పవన్

2 లో

# కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి

భాజపా కట్టుబడి ఉన్నందున కులగణన నిర్ణయం తీసుకున్నాం. కాంగ్రెస్‌లా.. ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయం. తెలంగాణ, కర్ణాటకలో కులగణనను కాంగ్రెస్ తూతూమంత్రంగా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదు‘ అని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రధాని మోడీ నేతృత్వంలో క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగబోయే జనగణనలో కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.. ప్రధానికి హృదయపూర్వక ధన్యవాదాలు.. దేశంలో సానుకూలమైన మార్పుకు, కులగణన.. చరిత్రాత్మకమైన కులగణన, చరిత్ర పుటల్లో నిలిచిపోనుంది అన్నారు. ప్రతిపక్ష పార్టీలు నాటకాలకు తెరలేపుతున్నారు.. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లకు సంబంధించి, కుట్రలు కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. అలాగే, ముస్లింలను తీసుకెళ్లి బీసీల్లో చేర్చడం దారుణం.. కాంగ్రెస్ అన్ని తప్పుడు నిర్ణయాలు చేసింది.. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్రపతుల అభ్యర్థిత్వాలను వ్యతిరేకించింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మోడీ సర్కార్ ఎన్నో ఏళ్ల పెండింగ్ అంశం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టుకు తమ వైఖరిని స్పష్టం చేశాక.. వర్గీకరణ అంశంపై కోర్టు కీలక తీర్పు ఇచ్చింది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కనీస ఇంగిత జ్ఞానం లేకుండా మోడీనీ కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. కాంగ్రెస్ మొదటి నుంచి బీసీల పట్ల మొసలి కన్నీరే కార్చింది.. 2018లో మోడీ ప్రధాని అయ్యాక బీసీ కమిషన్ కు రాజ్యంగ బద్ధంగా చట్టం చేశారు.. అన్ని వర్గాలకు న్యాయం చేయ్యాలని.. ఆర్థికంగా వెనకబడిన వర్గాల కోసం విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది మోడీ ప్రభుత్వం అని కిషన్ రెడ్డి అన్నారు. కాగా, మహిళల సాధికారిత కోసం 35 శాతం రిజర్వేషన్లు కల్పించామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసి.. వాళ్లకు న్యాయం చేసింది మోడీ సర్కార్.. 1981 నుంచి 1931 వరకు కులగణన జరిగింది.. ఆ తర్వాత కులగణ జరక్కుండా కాంగ్రెస్ వ్యవహరించింది.. కులగణనకు కాంగ్రెస్ వ్యతిరేకం అని మండిపడ్డారు. మండలి కమిషన్ నివేదికను రాజీవ్ గాంధీ వ్యతిరేకించారు.. 2010లోనే సుష్మాస్వరాజ్ కులగణన అంశాన్ని లేవనెత్తారు.. సామాజికంగా అన్ని వర్గాలకు లబ్ధి జరగాలి అని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా.. దేశ హితం కోసమేనన్నారు. న్యాయ స్థానాలకు తీర్పుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది.. మేం చేసే కులగణనలో మతం ప్రాతిపదికన ఏ మతాలను బీసీల్లో చేర్చేది లేదు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు.

# సమ్మె ఆలోచన విరమించుకోండి

మొదటిపేజీ తరువాయి

ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. ఇక, తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ ఉందన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి మనమే బోనస్ ఇచ్చాం.. సింగరేణిని పదేళ్లు నిర్వీర్యం చేశారు .. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశాం.. ఒక కుటుంబమే 7 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కార్మికుల పట్ల ఎప్పుడైనా అనుకూలంగా మాట్లాడారా వాళ్ళు.. లక్ష రెండు వేల కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లకు ఇచ్చాడు.. కానీ కట్టిన మూడేళ్లకే కూలి పోయింది అని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికి లక్ష రెండు వేల కోట్లు- అప్పు తెచ్చిన.. వడ్డీలు కట్టడానికే సరిపోతుంది.. ఏ పథకం అయినా ఆగిందా?.. అని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. ఇక, ఖజానా అంతా లూటీ చేసినా ఏ పథకం ఆగలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేద ప్రజల ఇండ్లో సన్న బియ్యం ఇస్తున్నాం.. గుజరాత్ లో కూడా ఏడాదిలో 58 వేల ఉద్యోగాలు ఇచ్చారా?.. నేను ఇచ్చిన.. మనం దివాలా తీశాం.. కేసీఆర్ కుటు-ంబం మాత్రం కోట్లు- వెనకేసుకున్నారు అని ఆరోపించారు. గతంలో మీ ఫోన్ లు స్వేచ్ఛగా మాట్లాడుకున్నారా.. ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడుకుంటు-న్నారు.. స్వేచ్ఛ, సంక్షేమం ఇచ్చినం మేమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆర్టీసీ కార్మికులు పంథానికి పోకండని సూచించారు. మిమ్మల్ని ఆదుకుంటాం.. మీ సమస్యలు మంత్రితో మాట్లాడండి.. లేదంటే నా దగ్గర ఉన్న ఖజానా మీకు ఇస్తా.. మీరే చూసి చెప్పండి అన్నారు. బడ్జెట్ పద్మనాభం లాగా తయారైంది నా పరిస్థితి అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా భారత్

ముంబయి,మే1

భారత్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మారుతుందని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ ను మోడీ ప్రారంభించారు. వేవ్స్ సదస్సుకు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సృజనాత్మక హబ్ గా తయారై కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. సంప్రదాయ, నవతరాలను సమన్వయం చేయాలని సూచించారు. మనదేశంలో 1913 లో తొలి చిత్రం రాజా హరిశ్చంద్ర విడుదలైందన్నారు. గేమింగ్ రంగంలో యువతకు అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 50 దేశాల గాయకులు కలిసి వైష్ణవ జనతో గీతం ఆలపించారని పేర్కొన్నారు. ప్రతిభ, సృజనాత్మకతల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయాలని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. నాలుగు రోజులపాటు- ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంట్టంల్గ÷న్మెంట్ సమ్మిట్ -వేవ్స్ జరగనుండగా, ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. ’కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీ-స్’ అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు.

# ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

మహబూబ్‌నగర్,మే1 : ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల పూర్తి కోసం హై లెవెల్ టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేశామన్నారు. 2026 మార్చి 31వ తేదీ వరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ హామీ ఇచ్చారు. అయితే, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వేగవంతానికి చర్యలు చేపట్టి 2027 మార్చి నాటికి ఉదండాపూర్ వరకు నీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం భూ సేకరణకు సత్వర చర్యలకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నాం.. పాలమూరు జిల్లా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. టీఆర్ఎస్ హయాంలో కృష్ణా నది జలాల కేటాయింపులో పాలమూరు, నల్లగొండకు తీరని అన్యాయం జరిగింది అన్నారు. 819 టీ-ఎంసీల కృష్ణ జలాలను ఆంధ్రకు కేటాయిస్తుంటే.. కేసీఆర్ సర్కార్ చోద్యం చూసిందన్నారు. 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు వాటా దక్కింది.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం లక్ష కోట్ల ప్రజాధనం గోదావరి పాలు చేశారు.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు మరో రెండు ఏళ్లలో పూర్తి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## శంషాబాద్‌లో మూడున్నర కిలోల బంగారం పట్టివేత

హైదరాబాద్,మే1

శంషాబాద్ ఎయిర్ పోర్టులో భారీగా బంగారం పట్టివేసారు. మస్కట్ నుంచి వచ్చిన విమాన సిబ్బంది వద్ద బంగారాన్ని డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మస్కట్ నుంచి బంగారం తెచ్చి గ్రౌండ్ స్టాఫ్ కు ప్యాసింజర్లు అందించారు. ఎయిర్ పోర్ట్ నుంచి బంగారాన్ని బయటికి తీసుకొచ్చేందుకు గ్రౌండ్ స్టాఫ్ ప్రయత్నించగా.. 3.5 కిలోల బంగారాన్ని పట్టుకున్నారు. బంగారం స్మగ్లర్ కి సహకరించిన గ్రౌండ్ స్టాఫ్ ని డీఆర్ఐ అధికారులు పట్టు-కున్నారు. ఎయిర్ పోర్ట్ నుంచి పార్కింగ్ వరకు బంగారం తీసుకొచ్చి అప్పగిస్తుండగా పట్టు-కుని.. 3.5 కిలోల బంగారాన్ని సీజ్ చేశారు. పట్టుబడ్డ బంగారం విలువ దాదాపు 3 కోట్ల 45 లక్షల రూపాయలు ఉంటుందని అంచానా వేశారు.

## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

మరణ నమోదు డేటాను సేకరించి, ఓటర్ల జాబితాను నవీకరిస్తామని వెల్లడించింది. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు మరణాల గురించి సకాలంలో సమాచారం అందుకుంటారని, మరణించిన వారి బంధువుల నుండి అభ్యర్థన వచ్చే వరకు వేచి చూడకుండా బూత్‌స్థాయి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారాన్ని ధృవీకరించడానికి వీలు కలుగుతుందని పేర్కొంది. 1960 ఓటర్ల నమోదు నిబంధనలు, 1969 జనన మరణాల నమోదు చట్టం ప్రకారం ఇటు-వంటి సేకరించే అధికారం ఇసికి ఉంది. ఓటరు సమాచార స్లిప్ లను ఓటర్లకు నచ్చేలా మార్చేందుకు కొత్త డిజైన్‌లను రూపొందించాలని కూడా నిర్ణయించినట్లు- తెలిపింది. ఓటర్ సీరియల్ నెంబర్, పార్ట్ నెంబర్‌లను మరింత స్పష్టంగా కనిపించేలా ఫాంట్ సైజ్‌ను పెంచనున్నామని, దీంతో ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్‌ను సులభంగా గుర్తించవచ్చని, పోలింగ్ అధికారులు ఓటర్ల జాబితాలో వారి పేర్లను సమర్థవంతంగా గుర్తించవచ్చని పేర్కొంది. ఎన్నికల నిబంధనలు-1960, జనన, మరణాల నమోదు చట్టం-1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారాన్ని తీసుకునే అధికారం ఉంది. ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్‌ను మార్చాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. సీరియల్ నంబర్, పార్టు నంబర్ల సైజును పెంచనున్నట్లు- తెలిపింది. తద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలికగా గుర్తించడంతోపాటు అటు పోలింగ్ అధికారులకు కూడా జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే వీలుంటుంది.

# కేటీఆర్‌కు లండన్ ఆహ్వానం

హైదరాబాద్,మే1

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు మరో ప్రతిష్టాత్మక సమావేశానికి హాజరుకానున్నారు. జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. ’భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు’ అనే థీమ్‌తో ఈ సంవత్సరం ఈ సదస్సును నిర్వహిస్తున్నట్టు- ఆక్స్ ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠీ తెలిపారు. కెటిఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో పాటు- భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటు-ందని సిద్ధార్థ్ సేఠీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్‌లోని స్థిరమైన అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీ-ఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీ-ఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చా-టొ-చ్చని సిద్ధార్థ్ సేఠి తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి. భారత్‌ను ప్రపంచానికి దగ్గర చేయడం, పరిశోధన, సాంకేతికత, విధానాల్లో ఇతర దేశాల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం.

# కష్టపడితేనే పనివిలువ తెలుస్తుంది

అమరావతి,మే1

ఉపాధి హామీ పథకం దేశానికి, రాష్ట్రానికి ఒక వరమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తమ ప్రభుత్వంలో శ్రామికులకు గుర్తింపు, గౌరవం ఉంటుందని అన్నారు. జగన్ ప్రభుత్వంలో పేదలు, శ్రామికుల కష్టాన్ని దోచుకుని దాచుకున్నారని ఆరోపించారు. మేడే సందర్భంగా గురువారం మంగళగిరిలో ఉపాధి శ్రామికులతో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ జిల్లాల నుంచి ఉపాధి శ్రామికులు హాజరయ్యారు. వంద రోజులు ఉపాధి పనులు పూర్తి చేసిన వారిలో వివిధ జిల్లాల నుంచి పది మంది అధికారులను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఉపాధి శ్రామికులతో ఆత్మీయ సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ కష్టపడడం నేర్చుకోవాలని, వ్యవసాయంలో యువత శిక్షణ పొందాలని అన్నారు. అలాగే ఉపాధిని వ్యవసాయానికి జోడించాల్సి ఉందన్నారు. ఉపాధి శ్రామికులు మాటలు వింటే ఆనందం కలిగించిందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధి పనుల ద్వారా పేదలకు ఆసరా కలుగుతుందని చెప్పారు. మొగల్తూరులో తమకు ఉన్న రెండు ఎకరాల పొలం అమ్మేసుకున్నామని గుర్తుచేశారు. తర్వాత ఎనిమిది ఎకరాలుకొని .. తాను వ్యవసాయం చేస్తున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. శ్రమ , కష్టం విలువ తనకు తెలుసునని పవన్ కల్యాణ్ అన్నారు. ఉపాధి కూలీ పదం తొలగించి ఉపాధి శ్రామికులంగానే పిలుస్తామని చెప్పారు. ప్రభుత్వం, అధికారులు, మీడియా కూడా ఈ శ్రామికులు పదం వాడాలని విజ్ఞప్తి చేశారు. ఇరవై ఏళ్ల వయసులో ఏం చేయాలో తనకు తెలిసేది కాదన్నారు. ఆ తర్వాత తనవంతుగా శ్రమ ఆయుధంగా ముందుకు సాగానని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుందని తెలిపారు. శ్రామికులకు ఎంత మంచి చేయగలమో ఆలోచన చేస్తున్నామని అన్నారు. తమ మీద నమ్మకంతో ప్రజలు అధికారం అప్పగించారని తెలిపారు. మూగ జీవాల రోదన కూడా ఉండకూడదనేది తమ ఉద్దేశమని చెప్పారు. గజేంద్ర మోక్షం తరహాలో పంచాయతీ రాజ్ అధికారులు, సిబ్బంది మూగ జీవాల గొంతు తడుపుతున్నారని అన్నారు. తాము ఆదేశాలు ఇచ్చినా క్షేత్ర స్థాయిలో వారు పని చేస్తున్నందుకు అభినందిస్తున్నానని తెలిపారు. ఏపీని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత జగన్ ప్రభుత్వానిదని ఆరోపించారు. మద్యం నిషేధిస్తామన్న వారు మద్యాన్ని ఏరులై పారించారని విమర్శించారు. పేదలు, శ్రామికులు కష్టాన్ని వైసీపీ ప్రభుత్వం దోచుకుని దాచుకుందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో వ్యవస్థలను గాడిలో పెట్టి పాలన సాగిస్తున్నామని పవన్ కల్యాణ్ చెప్పారు. పల్లెల అభివృద్ధి దేశాభివృద్ధికి పట్టు-గొమ్మలని ఉద్ఘాటించారు. అందుకే పల్లె పండుగ పేరుతో రూ.377.37 కోట్లతో గోకులాలను పూర్తి చేశామని తెలిపారు. ప్రతి రైతుకు అదనపు ఆదాయం కూడా లభిస్తుందన్నారు. 13,500 పశువుల తొట్టేల కోసం రూ. 60 కోట్లు- ఖర్చు పెట్టామంటే అది శ్రామికుల కష్టం వల్లేనని చెప్పారు. నాలుగు వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు వేశామని అన్నారు. మరో నాలుగు వేల కిలోమీటర్ల రోడ్లకు శ్రీకారం చుట్టామని చెప్పారు. డోలీ వెళ్లే ప్రాంతాల్లో రోడ్లు వేసి అంబులెన్స్‌లు వెళ్లేలా చేశామని అన్నారు. సీఎం చంద్రబాబు విజన్‌తో మోదీ సహకారంతో ముందుకు సాగుతున్నామన్నారు. మొగల్తూరులో ప్రధాని జీవన్ జ్యోతి గురించి తెలియదని పవన్ కల్యాణ్ అన్నారు. ఒక్కరోజే వారందరికీ వర్తించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎండ తీవ్రత వల్ల చాలా మంది ఇబ్బందులు పడతారని అన్నారు. కార్మికులకు 11 గంటల్లోపు పనులు పూర్తి చేసేలా చూడాలని అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. పనులు పెండింగ్‌లో ఉంటే సాయంత్రం నాలుగు గంటల తర్వాత పనులు పూర్తి చేయాలని చెప్పారు. ప్రతి చోట నీడనిచ్చేలా చిన్న పాకలు ఏర్పాటు చేయాలని సూచించారు. అక్కడ ఉన్న పరిస్థితులు బట్టి నీడ పట్టు-న ఉండేలా పని ప్రాంతాల్లో చూసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు కూడా అందుబాటు-లో ఉండేలా చూడాలని సూచించారు. జాతీయ ఉపాధి హామీ పథకం వేతనాలను సీఎం చంద్రబాబు పెంచారని గుర్తుచేశారు.

# ఐపీఎస్ అయిన కానిస్టేబుల్ కు చంద్రబాబు, లోకేష్ అభినందనలు



మే 01, నల్లా సమాచార్ న్యూస్, అమరావతి :

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ మంగళవారం కానిస్టేబుల్ నుండి ఐపీఎస్ అధికారిగా ఎదిగిన ఎం. ఉదయ కృష్ణారెడ్డిని ప్రశంసించారు. ప్రకాశం జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ కృష్ణా రెడ్డి సివిల్ సర్వీసెస్ పరీక్షలో 350వ ర్యాంకు సాధించాడు.

"ధైర్యం, అవిశ్రాంత కృషి ఉంటే ఏ కల కూడా పెద్దది కాదని ఇది రుజువు చేస్తుంది. దృఢ సంకల్పం ప్రతి అడ్డంకిని ఛేదించి కొత్త గమ్యస్థానాలను లిఖించగలదని ఆయన కథ మనకు గుర్తు చేస్తుంది. భవిష్యత్తు ఎప్పటికీ వదులుకోని వారిదే" అని ముఖ్యమంత్రి అన్నారు.

మానవ వనరుల అభివృద్ధి మరియు సమాచార సాంకేతిక శాఖ మంత్రి నారా లోకేష్ కూడా ఉదయ కృష్ణను ఆల్ ఇండియన్ ర్యాంక్ (ఏఐఆర్) 350 సాధించి ఐపీఎస్ లో చేరినందుకు అభినందించారు.

ఒక ప్రభుత్వ పాఠశాల విద్యార్థి నుండి పోలీస్ కానిస్టేబుల్ నుండి ఐపీఎస్ అధికారి వరకు – అతని ప్రయాణం ధైర్యసాహసాలు, త్యాగం మరియు అవిశ్రాంత సంకల్పం యొక్క శక్తివంతమైన కథ. నిజంగా స్ఫూర్తిదాయకం అని లోకేష్ ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఇంతలో, సివిల్ సర్వీసెస్ ఆశావహులకు తన బృందంతో పాటు మార్గదర్శకుడిగా ఉన్న తెలంగాణ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మహేష్ భగవత్ కూడా ఉదయ కృష్ణను అభినందించారు. ఉదయ్ కృష్ణ ప్రయాణం ఆదర్శప్రాయమని సీనియర్ పోలీసు అధికారి అభివర్ణించారు మరియు వారు అతనికి మార్గదర్శకత్వం వహించారని మరియు అతను 210 మార్కులు సాధించి మూడవ అత్యధిక మార్కులను సాధించాడని అన్నారు. ఉదయ కృష్ణ ప్రకాశం జిల్లాలోని ఉల్లపాలెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడు. పేదరికంలో జన్మించి, చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయినప్పటికీ, ఉదయ కృష్ణ కృషి మరియు సంకల్పం ద్వారా జీవితంలో పైకి వచ్చాడు. అతను కూరగాయలు అమ్మే అమ్మమ్మ రమణమ్మ దగ్గర పెరిగాడు. అతని మామ కోటి రెడ్డి మార్గదర్శకత్వంలో ఉన్నాడు. ఉదయ కృష్ణ 2013లో రాష్ట్ర పోలీసు దళంలో కానిస్టేబుల్‌గా చేరాడు. ఉన్నతాధికారి చేతిలో అవమానం ఎదుర్కొన్న తర్వాత, అతను %ఖూూ%లో చేరాలని ప్రతిజ్ఞ చేశాడు. ఆ యువకుడు 2018లో తన ఉద్యోగాన్ని వదిలి సివిల్ సర్వీసెస్‌కు సిద్ధం కావడానికి తన పూర్తి సమయాన్ని కేటాయించాడు. అతను మూడు ప్రయత్నాలలో విఫలమయ్యాడు కానీ వదులుకోలేదు. నాల్గవ ప్రయత్నంలో, అతను 780వ ర్యాంక్ సాధించి ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీస్ (ఐ ఆర్ ఎం ఎస్)లో చేరాడు. అయితే, అతను దీనితో సంతృప్తి చెందలేదు మరియు తన లక్ష్యాన్ని సాధించాలని దృఢంగా నిశ్చయించుకున్నాడు. శిక్షణ పొందుతున్నప్పుడు, అతను మరోసారి యు పి ఎస్ సి పరీక్షకు హాజరయ్యాడు మరియు ఈసారి అతను ఐపీఎస్ యూనిఫాం ధరించాలనే తన ఆశయాన్ని నెరవేర్చుకోవడానికి 350వ ర్యాంకును సాధించాడు.

## టాపర్గా నిలిచిన మాంటిస్సోరి సత్య భాస్కర హై స్కూల్



మే 01,నల్లా సమాచార్ న్యూస్/మణుగూరు(జిల్లా ప్రతినిధి లెనిన్):

తెలంగాణ రాష్ట్రంలో బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మాంటిస్సోరి,శ్రీ సత్య భాస్కర హైస్కూల్ నందు చదువుతున్న బి.సత్య అనీసిని కి 600 మార్కులకు గాను 585 మార్కులు సాధించి టాపర్గా నిలిచినది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సత్య అనీసిని నీ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి విద్యాసంస్థల ఉపాధ్యాయులు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## బిజెపి అధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ పాలాభిషేకం

మే 01,నల్లా సమాచార్ న్యూస్/జనగామ:



జనగామ పట్టణంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలాభిషేకం చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కులగణనగా దేశవ్యాప్తంగా చేయాలని కేంద్ర ప్రభుత్వం క్యాబినెట్ నిర్ణయం స్వాగతిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శివ యాదవ్ సీనియర్ నాయకులు గుజ్జున్నారాయణ డాక్టర్ కర్నల్ బిక్షపతి పెద్దోజు జగదీష్ వెంకట్ రెడ్డి భాగాల నవీన్ రెడ్డి రవి రాజ్ యువమోర్చా నాయకులు మైపాల్ సంతోష్ నవీన్ దుంపల సంపత్ జంగా నరసింహారెడ్డి భాస్కరాచారి భాస్కర్ గౌడ్ రాజు నాయక్ హరి ప్రసాద్ గోధుమల అశోక్ చంద్రయ్య శివకృష్ణ తోకల హరీష్ రఫ్తార్ సింగ్ పాల్గొన్నారు

# యువత రాజకీయాల్లో ఎదగడానికి అవకాశం ఉన్న ఏకైక రాజకీయ సంస్థ కాంగ్రెస్ పార్టీ..





**– రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్**

మే 01, నల్లా సమాచార్ న్యూస్, రంగారెడ్డి జిల్లా

దార్శనిక నాయకుడు సేవకు నిబద్ధత తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి రాజకీయాల నాణ్యత మెరుగుపడుతోంది శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.

గురువారం రోజు టీపీసీసీ ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో శంషాబాద్ కేఎల్సిసి కన్వెన్షన్ నందు నిర్వహించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ఏఐసీసీ సభ్యులు చల్లా వంశీ చంద్ రెడ్డి, మధు యాష్కీ గౌడ్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, డివిజన్ అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజాపాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుందని, మాట ఇచ్చాం, చేసి చూపిస్తాం అని, అభివృదే ప్రధాన లక్ష్యంగా తాము ప్రజలకు, మైనార్టీలకు, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటాం అని కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ,మీతో నడుస్తాం అని వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన సేవ ఎప్పటికీ మరువలేనిదని, కాంగ్రెస్ పార్టీ ముఖచిత్రం, భారత రాజకీయాల భవిష్యత్తు,దేశం పట్ల దార్శనికత కలిగిన, రాజ్యాంగ స్ఫూర్తి ప్రకారం ప్రజల కోసం నిజాయితీగా పనిచేసే రాహుల్ గాంధీ రాజకీయాల్లో మాకు ఆదర్శం, స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. ఇక మన రాష్ట్రానికి వస్తే మనకు శక్తివంతమైన నాయకత్వం ఉందని గౌరవ్ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఎల్లప్పుడూ కార్యకర్తకు అండగా ఉంటూ,కాంగ్రెస్ క్యాడర్ కు మద్దతు ఇచ్చి,ప్రోత్సహించే విధంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ప్రతి పిలుపు కు అనుగుణంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని,కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తూ,పార్టీ పిలుపును స్వీకరించి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదాం

**– సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలనీ సుప్రీం తీర్పును అమలు చేయాలి**

**– మేడే సందర్భంగా యం సి పి ఐ( యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్**

**– అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం ఎ ఐ సి టి యు రాష్ట్ర అధ్యక్షుడు తుడుం అనిల్ కుమార్**

మే 01, నల్లా సమాచార్ న్యూస్, మియాపూర్ :





మేడే సందర్భంగా మియాపూర్ ప్రాంతంలో ఎం ఎ నగర్, స్టాలిన్ నగర్, నడిగడ్డ తాండ, ఓంకార్ నగర్, పిఎన్ నగర్ టిఎన్ నగర్ మియాపూర్ విలేజ్, కాలనీలో పార్టీ జెండా లను యం సి పి ఐ (యు)మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ అధ్యక్షతన పార్టీ జెండా లను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం యం సి పి ఐ (యు), గ్రేటర్ కార్యదర్శి వైదమ్ శెట్టి రమేష్,అఖిల భారత కార్మికుల సంఘాల కేంద్రం( ఎ ఐ సి టి యు)రాష్ట్ర అధ్యక్షులు తుడుం అనిల్ కుమార్ మాట్లాడాడుతూ ? నేడు కూడా ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద దేశాలు కార్మిక వర్గాలు,ఉద్యోగ వర్గాలు పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక హక్కులను, చట్టాలను కాలరాసేందుకు అవసరమైన విధానాలను పాటిస్తూ కనీస వేతనాలు,ఉద్యోగ భద్రత పని గంటల సమయాలను తమ చెప్పు చేతుల్లో పెట్టుకొని చట్టాలను తుంగలో తొక్కుతున్నారు. అనేక పెట్టుబడిదారీ దేశాలలోని వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పేద మధ్యతరగతి వర్గాలు నిరసన ప్రదర్శనలు చెబుతున్నారు. కాబట్టి మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలనీ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వలని డిమాండ్ చేశారు. రాష్టంలో కోటి 20లక్షల మంది కార్మికులకు ఉద్యోగం భద్రత లేదని వారందరికీ ఉద్యోగం భద్రత కల్పించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

– దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం 7 కోట్ల కార్మికులకు మాత్రమే ఉద్యోగ భద్రత, తగిన వేతనాలతో జీవిస్తున్నారనీ, మిగతావారు బతుకు భద్రత లేక కొట్టుమిట్టాడు తున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం, కోర్టుల గురించి గొప్పలు వల్లించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'సమాన పనికి సమాన వేతనం' అనే సుప్రీం తీర్పును ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు. చివరికి కార్మికులు జీవించ డానికి సరిపడే వేతనాలు ఇవ్వాలని పోరాడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో, 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ, మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ ఆమోదించి అమలుచేయడం వల్ల కార్మికులు యజమానులకు కట్టు బానిసలుగా మార్చేసారని అన్నారు. ట్రేడ్ యూనియన్ హక్కులైన సమ్మె, వేతనాల గురించి బేరసారాలు లేకుండా చేయడం, అధిక పని గంటలు, నియమిత కాల పరిమితి గల ఎంప్లాయిమెంట్ ఉండే విధంగా నిబంధనలు, పరిశ్రమల మూసివేత, కార్మికుల తొలగింపునకు సులభతర అవకాశాలను కోడ్స్లో పొందుపర్చారనీ అన్నారు. ఇది పూర్తిగా కార్మికుల హక్కులను హరించడమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అసంఘటిత కార్మిక వర్గానికి ఏ విధమైన సామాజిక భద్రత లేదనీ అన్నారు.

మేడే స్ఫూర్తిగా పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. మేడే కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు వనం సుధాకర్, కుంభం సుకన్య, తాండ్ర కళావతి, అంగడి పుష్ప, పల్లె మురళి,ఎ ఐ టి యు గ్రేటర్ నాయకులు కర్ర దానయ్య, జి శివాని, పార్టీ డివిజన్ నాయకులు, డి మధుసూదన్, ఎండి సుల్తానా బేగం, జి లలిత, డి నరసింహ, రజియా బేగం, రాములు, కే రాజు, శ్రీనివాసులు, ఈశ్వరమ్మ, ఇసాక్, శ్రీనివాస్, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1977-79 ఇంటర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మే 01,నల్లా సమాచార్ న్యూస్/జనగామ:



జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1977-79 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘట్కేసర్ శ్రీనిధి రిసార్ట్స్ లో ఘనంగా జరుపుకున్నారు.

46 సంవత్సరాల తరువాత 65 సంవత్సరాలు దాటిన సీనియర్ సిటిజన్స్ కలుసుకోవడం, వారి వారి గత స్మృతులు నెమరు వేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. స్నేహాన్ని మించిన ఆస్తి ఏమీ లేదని వారంతా అన్నారు. ఈ సమ్మేళనం మా ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేసి ఆయుష్షును కూడా పెంచుతుందని వారన్నారు. ప్రతి సంవత్సరం ఇటువంటి సమావేశాన్ని నిర్వహించాలని వారు తీర్మాణించుకొన్నారు. అలాగే భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఏకగ్రీవంగా తీర్మాణించుకొన్నారు. సమావేశం ప్రారంభంలో తమను వీడిపోయిన మిత్రులు, గురువులకు శ్రద్ధాంజలి ఘటించారు. తాత్కాలిక కార్యనిర్వాహకవర్గ సభ్యులు బండిరాజుల శంకర్, అల్లాడి ఉమామహేశ్వర్, టి. సుధాకర్, సంబోజు ఆంజనేయులు, రాపాక లక్ష్మణ్, కర్నెర్ల బాలరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమ్మేళనంలో, యెర్రమల్ల చంద్రమోహన్, బిల్లా జనార్ధన్ రెడ్డి, కె. హరిశ్చంద్ర ప్రసాద్, లింగాల ధర్మేందర్ రెడ్డి, మాదారపు సాంబమూర్తి, కొన్యాల శ్రీనివాస్ రెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, మంచాల కృష్ణమూర్తి, లింగాల రవీందర్ రెడ్డి, వి. శేఖర్ రావు, మహదేవుని కృష్ణమూర్తి, మంగు శ్రీనాథ్, కందుకూరి సోమనర్సయ్య, పంగ జనార్ధన్ రెడ్డి, వంటేరు జయపాల్ రెడ్డి, ఎ. సోమారెడ్డి, బత్తుల ఉపేందర్, సిహెచ్. ఉమాదేవి, పెద్ది రాణి, అనూరాధ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జాతీయగీతంతో కార్యక్రమం ముగిసింది.

## ఘనంగా జరసం నిర్వహణలో శ్రీశ్రీ జయంతి



మే 01,నల్లా సమాచార్ న్యూస్/జనగామ:

మహాకవి శ్రీశ్రీ 115 వ జయంతి జనగామ రచయితల సంఘం ఆధ్వర్యంలో నక్క సురేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ జీవితం కవిత్వం – అనే అంశంపై కవి సమ్మేళనం నిర్వహించారు. తొలుత శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి కవులు ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ సాహితి రాష్ట్ర బాధ్యులు సాంబరాజు యాదగిరి హాజరై శ్రీ శ్రీ సినిమా పాటల ప్రాశస్త్యం గురించి తెలియజేస్తూ, తెలుగు సినిమాకు మొట్టమొదట జాతీయ అవార్డు తెప్పించిన ఘనత శ్రీ శ్రీదేనని కొనియాడుతూ శ్రీశ్రీ పాటలతో అలరించారు. అనంతరం జరసం అధ్యక్షుడు నక్క సురేశ్ మాట్లాడుతూవిప్లవ కవి శ్రీశ్రీ తన కవిత్వంతో సమాజాన్ని మనుషులను మేల్కొల్పి, కవిత్వానికి టైమింగ్ న, రైమింగ్ లతో కొత్త సొగసులు అద్ది ఉర్రూతలూగించారని అన్నారు.ఇదే సభలో విశిష్ట అతిథిగా విప్లవ రచయితల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శికోడం కుమారస్వామి హాజరై శ్రీ శ్రీ కవిత్వం సమాజం మీద శ్రీశ్రీ కవిత్వం ప్రభావం అనే అంశంపై సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో

సాదిక్ ఫౌండేషన్ చైర్మన్, సాధిక్ అలి, తెలంగాణ రచయితల సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు పానుగంటి రామమూర్తి,గౌరవ అధ్యక్షులు పొట్టబత్తిని భాస్కర్, సీనియర్ కవి కొలిపాక బాలయ్య మాట్లాడుతూ శ్రీ శ్రీ కవిత్వాన్ని వారు చేసిన సేవలను ముక్తకంఠంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో గూటం రమేష్, మన్యపు విజేందర్, అంకాల సోమయ్య, గుండె కనకయ్య, ప్రసాద్ , మల్యాల జనార్దన చారి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.జనగామ రచయితల సంఘం కార్యవర్గంవ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డి రత్నాకర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు అయిలా సోమ నరసింహ్మా చారి,అధ్యక్షులునక్క సురేష్,ప్రధాన కార్యదర్శి

గడ్డం మనోజ్ కుమార్,కోశాధికారి గూటం రమేష్,న్యాయ సలహాదారు సాదిక్ అలీ,గౌరవ సలహాదారులు జోగు అంజయ్య,

పెట్లోజు సోమేశ్వర చారి,పొట్టబత్తిని భాస్కర్,ఉపాధ్యక్షులు రేణుకుంట్ల మురళి,డా మోహన కృష్ణ భార్గవ, వరూధిని, జగదీశ్వరి,సహాయ కార్యదర్శులు

మాన్యపు భుజేందర్,అంబాల శివనాథ్,బుధారపు లావణ్య, త్రిపురారి పద్మ,ప్రచార కార్యదర్శి నిమ్మ జైపాల్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు కొట్టే శ్రీలత, వసంత,లగిశెట్టి ప్రభాకర్, కోడం కుమారస్వామి, డా వేముల సదానందం,గుడికందుల కృష్ణ,రంగరాజు ప్రసాద్,మామిండ్ల అంజయ్య, మల్యాల జనార్ధన చారి,చింత ప్రసాద్,అంకాల సోమయ్య,చాపల మహేందర్.

## హెర్త్ పౌండేషన్ జనగామ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన బిసి కమిషన్ సభ్యురాలు ఒయు జెఎసి బాల లక్ష్మీ



మే 01, నల్లా సమాచార్ న్యూస్/జనగామ:

జనగామ జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ గ్రౌండ్ లో హెర్త్ పౌండేషన్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మంగళంపల్లి రాజు అధ్యక్షతన జరగగా బిసి కమిషన్ సభ్యురాలు ఒయు జెఎసి బాల లక్ష్మీ పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం విశిష్ట అతిధులుగా ప్రజా వైద్యులు డాక్టర్ రాజమౌళి, జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భనుక శివరాజ్ యాదవ్, జనగామ అర్.టి.ఎ మెంబర్ చిలివేరు అభి గౌడ్, కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు లోక్కుంట్ల ప్రవీణ్, ప్రెస్టన్ ఇన్స్టిట్యూట్ కారస్పాండెంట్ డాక్టర్ బక్క ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ జనగామ జిల్లాలో 10 గ్రామాలు దత్తత తీసుకొనుట ప్రక్రియలో భాగంగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని, దేశాభివృద్ధి జరగాలంటే వ్యక్తి అభివృద్ధి జరగాలని నమ్ముతూ విలువలు, నైపుణ్యం జల యువతను, విద్యార్థులను తయారు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ జనగామ జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాల లను అభివృద్ధి చేయడానికి కార్యక్రమాలు ఈరోజు ప్రారంభించడం జనగామ ప్రజలకు ఒక అదృష్టమని, రాబోయే రోజుల్లో తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ ముద్రబోయిన రాజు , సీనియర్ కో ఆర్డినేటర్ ఆంజనేయులు, వివిఎస్ఎఫ్ అధ్యక్షుడు నల్ల రాహుల్, ఉద్యమకారుడు యాసరపు కర్ణాకర్, ప్రపంచ రికార్డు హోల్డర్ మహ్మద్ అబ్బాస్, రుద్ర, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకీ ఘన స్వాగతం పలికిన సూపర్డెంట్ సునీల్,హాస్పటల్ సిబ్బంది



మే 01,నల్లా సమాచార్ న్యూస్/మణుగూరు(జిల్లా ప్రతినిధి లెనిన్):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు వంద పడకల హాస్పిటల్లో మేడే సందర్భంగా శానిటైజ్ కార్మికులకు బహుమతులు అందజేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్మికులకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం హాస్పటల్లో సెమీ ఆటోమేటిక్ యనలేజర్ బయో కెమికల్ మిషన్ మరియు నూతన ఫ్రిడ్జ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురువారం మేడే సందర్భంగా శానిటైజ్ కార్మికులకు బహుమతులు అందజేయడం చాలా సంతోషకరమని వంద పడకల హాస్పిటల్ ను సొంత ఇల్లులా ప్రతిరోజు శుభ్రపరుస్తూ పేషెంట్లను సొంత కుటుంబ సభ్యులుగా పలకరిస్తూ మెరుగైన సేవలు అందిస్తున్నారని,కరోనా కష్టకాలంలో ప్రాణాలను లెక్కచేయకుండా శానిటైజ్ కార్మికులు చేసిన సేవలు మరువలేమని తెలియజేశారు.హాస్పిటల్లో వైద్యులు పేషంట్లకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని,వైద్యుల కోరిక మేరకు హాస్పటల్లో డాక్టర్లను పెంచుకున్నామని, ప్రతిరోజు ఒపీ సంఖ్య క్రమంగా పెరుగుతుందని,కొత్తగా మన హాస్పిటల్ లో గైనకాలజిస్ట్ ను నిర్మించుకున్నామని తెలిపారు.ఈ నెలలో 50 మందికి పైగా గర్భిణీ స్త్రీలకు డెలివరీ చేసారనీ,ఇదే విధంగా మెరుగైన వైద్యం ప్రజలకు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరును తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమానికి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినకి నవీన్,టౌన్ అధ్యక్షుడు శివ సైదులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,వైద్యులు,నర్సులు,శానిటైజ్ కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్





### – కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

మే 01, నల్లా సమాచార్ న్యూస్, శేరిలింగంపల్లి డివిజన్ :

శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి నగర్ లో స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మార్నింగ్ వాక్ చేపట్టారు. పలు సమస్యలు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు చేరువగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేసేందుకు మార్నింగ్ వాక్ ఉపయోగపడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియ్యం కార్యక్రమంలో భాగంగా స్థానిక రేషన్ షాపులో సక్రమంగా పంపిణీ జరుగుతుందా లేదా అని కార్పొరేటర్ ఆరాతీశారు. అనంతరం సన్న బియ్యం పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారి ప్రాంతంలో నెలకొన్న డ్రైనేజ్, రోడ్డు వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు కార్పొరేటర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, పాపిరెడ్డి నగర్ ప్రెసిడెంట్ బద్దం కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ రాంబాబు, ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, లింగారెడ్డి దానయ్య, వరదరాజులు, అనిల్, విజయ్, మహంకాళి రావు, రాజేశ్వర్, చిన్న, మాధవ, శంకర్ గౌడ్, ఆంజనేయులు, ఝాన్సీ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



## మే డే సందర్భంగా జిహెచ్ఎంసి కార్మికులను సన్మానించిన జనసేన నాయకుడు : ప్రేమ కుమార్







నల్లా సమాచార్ న్యూస్ / కూకట్పల్లి :

అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్ బి కాలనీ 5వ ఫేస్ లో గల జనసేన పార్టీ ఆఫీస్ వద్ద జి హెచ్ మ్ సి కార్మికులను శాలువా వేసి సన్మానించి , బహుమతులు మరియు పండ్లు ఇచ్చారు. అనంతరము అల్పాహారము అందించారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ప్రజల శ్రమను రోజులకొద్దీ దోచుకున్న సమయంలో మేము మనుషులమే మా శక్తికి కూడా పరిమితులు ఉంటాయని.ఈ చాకిరి మేము చేయలేమని పనిముట్లు క్రింద పడేసి 8 గంటల పని దినం కోసం పోరాటాలు చేశారని, చివరకు ప్రాణాలు సైతం తృణప్రాయంగా త్యాజించడం కార్మిక వర్గ పోరాటానికి నిదర్శనమని.దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించే కార్మికులే ఈ దేశానికి పట్టుకొమ్ములని , తమ కష్టముతో సమాజ సంపదను పెంచేది కార్మికులేనని , శ్రామికులు తమ హక్కులను సాధించుకున్నారని అన్నారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి కార్మికులకు నెల వేతనాలు పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ జనరల్ సెక్రటరీ మండలి దయాకర్ జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొల్లా శంకర్, భోగాది వెంకటేశ్వరరావు ,వేముల మహేష్ ,కలిగినీడి ప్రసాద్ , అడబాల షణ్ముఖ , పాదం సూర్య ,పసుపులేటి ప్రసాద్ , పులగం సుబ్బు , గుణశేఖర్ , నవీన్ ,మారుతి,ఆత్మూరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం



నల్లా సమాచార్ న్యూస్ / రాజేంద్రనగర్ :
రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్ లో గల కాల్ సీసీ ఫంక్షన్ హాల్ నందు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు/ రాష్ట్ర తుఫిడీసీ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ



కార్యక్రమానికి ఏఐసీసీ సెక్రటరీ, సి డబ్ల్యు సి కమిటీ సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి, జిల్లా అబ్జర్వర్ గా నియమితులైన రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, సంతోష్ , ధన్ సింగ్, జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు..





## వీధి వ్యాపారులకు చిన్న రుణాలు అందించే పీఎం స్వానిధి పథకం అమలు



నల్లా సమాచార్ న్యూస్ / కూకట్పల్లి :
హైదర్ నగర్ డివిజన్ కూకట్పల్లి సర్కిల్ – 24, కూకట్పల్లి జోనల్ ఆఫీసు లో జరిగిన వీధి వ్యాపారులకు చిన్న రుణాలు అందించే పీఎం స్వానిది పథకం అమలులో భాగంగా, డిప్యూటీ కమిషనర్, ఎ మ్ ఓ హెచ్ , పి ఓ , సి ఓ , ట్రాఫిక్ సి ఐ మరియు స్ట్రీట్ వెండర్ కమిటీ సభ్యులతో కలసి సమావేశంలో పాల్గొన్న హైదర్ నగర్ డివిజన్ గౌరవ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, పీఎం స్వానిది అనేది వీధి వ్యాపారులకు చిన్న రుణాలు అందించే ఒక పథకం అని, ఈ పథకం ద్వారా వీధి వ్యాపారులు తమ వ్యాపారాన్ని పునరుద్ధరించడానికి మరియు విస్తరించడానికి రూ. 10,000 వరకు రుణాలు పొందవచ్చు అని, ఈ పథకం ద్వారా వీధి వ్యాపారులకు ఎలాంటి భద్రత లేకుండా రుణాలు లభిస్తాయి మరియు ఈ రుణాలకు 7% వడ్డీ రేటు వర్తిస్తుంది అని చెప్పడం జరిగింది. అలానే పీఎం స్వానిది పథకం యొక్క లక్ష్యాలు వివరిస్తూ., వీధి వ్యాపారులకు చిన్న రుణాలు అందించడం ద్వారా వారి వ్యాపారాన్ని పునరుద్ధరించడానికి మరియు విస్తరించడానికి సహాయం చేయటం,వీధి వ్యాపారులను ఆర్థికంగా బల పరచటం జరుగుతుంది అని నార్నె శ్రీనివాసరావు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్కిల్ 24 డిప్యూటీ కమిషనర్ గంగాధర్ , శ్రీనివాస్, రాజశేఖర్, ముస్తఫా, చెయిన్ మెన్ మచేంద్ర, కూకట్పల్లి ట్రాఫిక్ ముత్తు యాదవ్ మరియు స్ట్రీట్ వెండర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



నల్లా సమాచార్ న్యూస్ / శేరిలింగంపల్లి : అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా (టిపిసిసి) లేబర్ సెల్ వైస్ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు మే ఒకటో తారీఖున ఆటో డ్రైవర్స్ యూనియన్ ఐఎన్టియుసి శేర్లింగంపల్లి ప్రెసిడెంట్ బాబు గౌడ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ వెల్ఫేర్ ముఖ్య కార్యదర్శి రాచమల్ల కృష్ణ పటేల్ గౌడ్ మియాపూర్ బాచుపల్లి ఎక్స్ రోడ్





ఆటో స్టాండ్ వద్ద ఐ ఎన్ టియు సి జెండా ఆవిష్కరణ చేసినారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కమిటీ సభ్యులు, ఆటో డ్రైవర్స్ కార్మికుల పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా పారిశుధ్య కార్మికులకు శాలువతో సన్మానము







**నల్లా సమాచార్ న్యూస్ / శేరిలింగంపల్లి :**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా 124 డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ కార్యాలయంలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి పారిశుధ్య కార్మికులను శాలువతో సన్మానించి గౌరవించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రపంచం నలుమూలలా తమ రెక్కల కష్టంతో పనిచేసే కార్మికులందరు ఏకమై పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసి, శ్రామిక వర్గానికి దూరమైన హక్కులను సాధించుకున్న మేడే రోజున కార్మికులను సన్మానించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరికీ ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, షౌకత్ అలీ మున్నా, ముజీబ్, యాదగిరి, రాజేందర్, నాగేష్ గౌడ్, మజర్, సాగర్, ఎస్.ఆర్.పి నాగేశ్వర్ నాయక్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ వివాహానికి పుస్తె మట్టెలు అందజేత

**మే 01, నల్లా సమాచార్ న్యూస్, బచ్చన్నపేట :**

బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశ్వపూర్ పరిధిలోని హమ్లెట్ గ్రామమైన జయాలలో గిద్దల పుష్ప నరసయ్యల కుమార్తె రాణి వివాహ మహొత్సవానికి వాస్విక్ ఫౌండేషన్ సభ్యులు ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి చేతుల మీదుగా వివాహ వేదిక వద్ద పుస్తె మట్టెలను వారి తల్లిదండ్రులకు అందజేశారు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్ మాట్లాడుతూ ఆడబిడ్డ పెళ్ళికి సహాయం అందించమని అడగగానే మరో మారు ఆలోచించకుండా వెంటనే సంబంధించి పుస్తే మట్టెలు అందించిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పెళ్ళికూతురు కుటుంబ సభ్యులు ఎంతో ఆనందాన్ని వ్యక్తపరుస్తూ వాస్విక్ ఫౌండేషన్ యాజమాన్యానికి



ధన్యవాదాలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో మరికూకు బాలయ్య, గిద్దెల కర్ణాకర్, రాకేష్, ప్రశాంత్, భాస్కర్, క్రాంతి, అరవింద్, కుమార్ రాజు, హరిబాబు భగన్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణనలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం..



**- రాహూల్ గాంధీ, సోనియా గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు..**

**- పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి.**

**మే 01, నల్లా సమాచార్ న్యూస్, బచ్చన్నపేట :**

దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలంటూ రాహూల్ గాంధీ, సోనియా గాంధీ లు చాలా కాలంగా డిమాండ్ చేయడం జరిగింది. ఎట్టకేలకు ఇవాళ జరిగిన క్యాబినెట్ భేటీలో కాంగ్రెస్ డిమాండ్ కు ఓకే చెప్పింది మోడీ సర్కార్. దేశవ్యాప్తంగా కులగణనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడితోనే కేంద్ర ప్రభుత్వం కులగననకు అంగీకారం తెలిపిందని కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఈ సర్వే యావత్ భారతావనికి దిక్సూచిగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం చేపట్టిన కులగణన ఆధారంగా బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన ఆధారంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని పేర్కొనడం సంతోషంగా ఉందన్నారు. ఇది ఒక్క విప్లవాత్మకమైన చర్యగా తాను అభివర్ణిస్తున్నట్టు చెప్పారు. దీని ద్వారా సామాజిక రుగ్మతలు తొలగి అందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. 2025లో జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ చేసిన డిమాండ్ తో కేంద్రం నిర్ణయించింది. క్యాబినెట్ భేటీ అనంతరం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ మేరకు సంచలన నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ నిర్ణయంతో 94 ఏళ్ళ తర్వాత దేశవ్యాప్తంగా కులగణన జరగనుంది. ఇదొక చారిత్రాత్మక నిర్ణయమనే చెప్పాలి. 1931 లో కులగణన తర్వాత 2011 దాకా కులగణన జరగలేదు. 2011లో సామజిక ఆర్థిక కులగణన చేపట్టినప్పటికీ అది పూర్తిస్థాయి కులగణన కాదని విమర్శలున్నాయి. ఈ సర్వేలో సమగ్ర కులజాబితా వెల్లడించలేదని విమర్శలున్నాయి. దేశవ్యాప్తంగా బీసీ కులగణన పట్ల రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బచన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, జిల్లా సందీప్, మాజీ ఎంపీటీసీ నీల రమేష్, హరి క్రిష్ణ, మ్యాకల రమేష్, అఖిల్ మాల, యూత్ కాంగ్రెస్ జనగామ మండల ఉపాధ్యక్షులు బక్క ప్రవర్ధన్, అజయ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ జయరామ ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ డే సంబరాలు



**నల్లా సమాచార్ న్యూస్ / మహబూబ్ నగర్ :**

మేడే సందర్భంగా శ్రీ జయరామ మారుతీ షోరూం లో ఎంప్లాయిస్ డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయరామ ఉద్యోగులు నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని మహబూబ్ నగర్ డియస్పీ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి భద్రత నియమాలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు. తద్వారా ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రమాదబాధితులకు రక్తం చాలా అవసరం అన్నారు. మీరు ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయమన్నారు. యాభై మంది రక్తదానం చేశారని జయరామ మేనేజరు సరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుతీ సేల్స్ జనరల్ మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి, రామక్రిష్ణ, రామదాస్ యాదవ్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు నటరాజ్ మరియు సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఈస్ట్ సాయి నగర్లో సీసీ రోడ్లు లేక సమస్యలు




**నల్లా సమాచార్ న్యూస్ / ఆల్విన్ కాలనీ డివిజన్ :**

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఈస్ట్ సాయి నగర్లో మెయిన్ రోడ్డు మరియు రోడ్డు నెంబర్ 2 లో సీసీ రోడ్లు లేక సమస్యగా ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి కాలనీ కి వెళ్లి సమస్యను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తైయ్యాయి కాబట్టి ఈస్ట్ సాయి నగర్ కాలనీ లో సీసీ రోడ్లు నిర్మిచవలసి ఉందని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా నిర్మించిన రాంపులను కాలనీ వారితో మాట్లాడి తొలగించి రోడ్డు నిర్మాణ పనులు మొదలుపెడతామని అన్నారు. విషయాన్ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ. సి చైర్మన్ అరేకపూడి గాంధీ కి మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలో ఇనాగ్రేషన్ చేసి రోడ్డు నిర్మాణ పనులు మొదలుపెడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, షౌకత్ అలీ మున్నా, రాజారెడ్డి, తిరుపతి రెడ్డి, శేఖర్ రెడ్డి, నర్సయ్య, బాలీశ్వర్, సతీష్, కోటేశ్వరరావు, ప్రసాద్, పార్వతీశం, ఇంద్రారెడ్డి, కొండలరావు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కోడూరు శివకుమార్ గౌడ్



**మే 01, నల్లా సమాచార్ న్యూస్, బచ్చన్నపేట :**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామానికి చెందిన ఉప్పల లత లింగారెడ్డి కుమార్తె వినీషా( అలేఖ్య) పూర్ణచందర్ ల వివాహానికి సామాజిక కార్యకర్త బిఆర్ఎస్ నాయకులు కోడూరు శివకుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, పెళ్ళికానుకగా 5000/- ఐదువేల రూపాయలు కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో వంచ వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, కందుకూరి కనకరాజు, ఉమ్మెత్తల సంతోష్ రెడ్డి, పిట్టల వెంకటేష్, కర్రె సంపత్, తదితరులు పాల్గొన్నారు.